# ద్వితీయోపదేశ కాండము 17వ అధ్యాయము

## కళంకమైన యెద్దునేగాని గొఱ్ఱ మేకలనేగాని యెహోవాకు బలిగా అర్పింపకూడదు;

1 నీవు కళంకమైనను మరి ఏ అవలక్షణమైననుగల యెద్దునేగాని గొఱ్ఱ మేకలనేగాని నీ దేవుడైన యెహోవాకు బలిగా అర్పింప
కూడదు; అది నీ దేవుడైన యెహోవాకు హేయము. 2 నీ దేవుడైన యెహోవా నిబంధనను మీరి ఆయన దృష్టికి చెడ్డదానిని చేయుచు,
నేనిచ్చిన ఆజ్ఞకు విరోధముగా అన్యదేవతలకు, అనగా సూర్యునికైనను చంద్రునికైనను ఆకాశ నక్షత్రములలోని దేనికైనను నమస్కరించి
మ్రొక్కు పురుషుడేగాని స్త్రీయేగాని నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న నీ గ్రామములలో దేనియందైనను నీ మధ్య కనబడినప్పుడు
3 అది నీకు తెలుపబడిన తరువాత నీవు విని బాగుగా విచారణ చేయవలెను. అది నిజమైన యెడల, అనగా అట్టి హేయక్రియ
ఇశ్రాయేలీయులలో జరిగియుండుట వాస్తవమైన యెడల 4 ఆ చెడ్డకార్యము చేసిన పురుషునిగాని స్త్రీనిగాని నీ గ్రామముల వెలుపలికి
తీసికొనిపోయి రాళ్లతో చావగొట్టవలెను. 5 ఇద్దరు ముగ్గురు సాక్షుల మాటమీదనే చావతగినవానికి మరణశిక్ష విధింపవలెను. 6 ఒక్క
సాక్షి మాటమీద వానికి విధింపకూడదు. 7 వాని చంపుటకు మొదట సాక్షులును తరువాత జనులందరు వానిమీద చేతులు వేయవలెను.
అట్లు నీ మధ్యనుండి ఆ చెడుతనమును పరిహరింపవలెను.

**Deuteronomy 17:** ***All sacrifices to be perfect, Idolaters must be slain.*** 17:1 Thou shalt not sacrifice unto the LORD thy God *any* bullock, or sheep, wherein is blemish, *or* any evilfavouredness: for that *is* an abomination unto the LORD thy God. 17:2 If there be found among you, within any of thy gates which the LORD thy God giveth thee, man or woman, that hath wrought wickedness in the sight of the LORD thy God, in transgressing his covenant, 17:3 And hath gone and served other gods, and worshipped them, either the sun, or moon, or any of the host of heaven, which I have not commanded; 17:4 And it be told thee, and thou hast heard *of it,* and enquired diligently, and, behold, *it be* true, *and* the thing certain, *that* such abomination is wrought in Israel: 17:5 Then shalt thou bring forth that man or that woman, which have committed that wicked thing, unto thy gates, *even* that man or that woman, and shalt stone them with stones, till they die. 17:6 At the mouth of two witnesses, or three witnesses, shall he that is worthy of death be put to death; *but* at the mouth of one witness he shall not be put to death. 17:7 The hands of the witnesses shall be first upon him to put him to death, and afterward the hands of all the people. So thou shalt put the evil away from among you.

## తీర్పు తీర్చుటకు

8 హత్యకు హత్య వ్యాజ్యెమునకు వ్యాజ్యెమునకు దెబ్బకు దెబ్బ నీ గ్రామములలో వివాదములు పుట్టగా వీటి భేదము కనుగొను
టకు నీకు సాధ్యముకాని యెడల 9 నీవు లేచి నీ దేవుడైన యెహోవా ఏర్పరచుకొను స్థలమునకు వెళ్లి యాజకులైన లేవీయులను ఆ
దినములలో నుండు న్యాయాధిపతిని విచారింపవలెను. వారు దానికి తగిన తీర్పు నీకు తెలియజెప్పుదురు. 10 యెహోవా ఏర్పరచుకొను
స్థలమున వారు నీకు తెలుపు తీర్పు చొప్పున నీవు జరిగించి వారు నీకు తేటపరచు అన్నిటి చొప్పున తీర్పు తీర్చుటకు జాగ్రత్త పడవలెను.
11 వారు నీకు తేటపరచు భావము చొప్పునను వారు నీతో చెప్పు తీర్పుచొప్పునను నీవు తీర్చవలెను. వారు నీకు తెలుపు మాటనుండి
కుడికిగాని యెడమకుగాని నీవు తిరుగకూడదు. 12 మరియు నెవడైనను మూర్ఖించి అక్కడ నీ దేవుడైన యెహోవాకు పరిచర్య
చేయుటకు నిలుచు యాజకుని మాటనేగాని ఆ న్యాయాధిపతి మాటనేగాని విననొల్లనియెడల వాడు చావవలెను. అట్లు చెడుతనమును
ఇశ్రాయేలీయులలోనుండి పరహరింపవలెను. 13 అప్పుడు జనులందరు విని భయపడి మూర్ఖవర్తనము విడిచి పెట్టెదరు.

***Difficult controversies.*** 17:8 If there arise a matter too hard for thee in judgment, between blood and blood, between plea and plea, and between stroke and stroke, *being* matters of controversy within thy gates: then shalt thou arise, and get thee up into the place which the LORD thy God shall choose; 17:9 And thou shalt come unto the priests the Levites, and unto the judge that shall be in those days, and enquire; and they shall shew thee the sentence of judgment: 17:10 And thou shalt do according to the sentence, which they of that place which the LORD shall choose shall shew thee; and thou shalt observe to do according to all that they inform thee: 17:11 According to the sentence of the law which they shall teach thee, and according to the judgment which they shall tell thee, thou shalt do: thou shalt not decline from the sentence which they shall shew thee, *to* the right hand, nor *to* the left. 17:12 And the man that will do presumptuously, and will not hearken unto the priest that standeth to minister there before the LORD thy God, or unto the judge, even that man shall die: and thou shalt put away the evil from Israel. 17:13 And all the people shall hear, and fear, and do no more presumptuously.

## సమస్తజనముల మీద రాజు నియామకము

14 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించి దాని స్వాధీనపరచుకొని అందులో నివసించి – నా చుట్టు

నున్న సమస్తజనమువలె నా మీద రాజును నియమించుకొందు ననుకొనిన యెడల, నీ దేవుడైన యెహోవా ఏర్పరచువానిని అవశ్యముగా
నీ మీద రాజుగా నియమించుకొనవలెను. 15 నీ సహోదరులలోనే ఒకని నీమీద రాజుగా నియమించుకొనవలెను. నీ సహోదరుడుకాని
అన్యుని నీ మీద నియమించుకొనకూడదు. 16 అతడు గుఱ్ఱములను విస్తారముగా సంపాదించు కొనవలదు; తాను గుఱ్ఱములను
హెచ్చుగా సంపాదించుటకు గాను జనులన ఐగుప్తునకు తిరిగి వెళ్లనియ్యకూడదు; ఏలయనగా యెహోవా – ఇకమీదట మీరు ఈ
త్రోవను వెళ్లకూడదని మీతో చెప్పెను. 17 తన హృదయము తొలగిపోకుండునట్లు అతడు అనేక స్త్రీలను వివాహము చేసికొనకూడదు;
వెండి బంగారములను అతడు తన కొరకు బహుగా విస్తరింపజేసికొనకూడదు. 18 మరియు అతడు రాజ్యసింహాసనమందు ఆసీనుడైన
తరువాత లేవీయులైన యాజకుల స్వాధీనములోనున్న గ్రంథమును చూచి ఆ ధర్మశాస్త్రమునకు ఒక ప్రతిని తనకొరకు వ్రాసికొనవలెను;
19 అది అతనియొద్ద ఉండవలెను. తన రాజ్యమందు తానును తన కుమారులును ఇశ్రాయేలు మధ్యను దీర్ఘాయుష్మంతులగుటకై
20 తాను తన సహోదరులమీద గర్వించి, యీ ధర్మమును విడిచిపెట్టి కుడికిగాని యెడమకుగాని తాను తొలగక యుండునట్లు తన
దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని యీ కట్టడలను అనుసరించి నడువ నేర్చుకొనుటకు అతడు తాను
బ్రదుకు దినములన్నిటను ఆ గ్రంథమును చదువుచుండవలెను.

***The choice of a king, His duties.*** 17:14 When thou art come unto the land which the LORD thy God giveth thee, and shalt possess it, and shalt dwell therein, and shalt say, I will set a king over me, like as all the nations that *are* about me; 17:15 Thou shalt in any wise set *him* king over thee, whom the LORD thy God shall choose: *one* from among thy brethren shalt thou set king over thee: thou mayest not set a stranger over thee, which *is* not thy brother. 17:16 But he shall not multiply horses to himself, nor cause the people to return to Egypt, to the end that he should multiply horses: forasmuch as the LORD hath said unto you, Ye shall henceforth return no more that way. 17:17 Neither shall he multiply wives to himself, that his heart turn not away: neither shall he greatly multiply to himself silver and gold. 17:18 And it shall be, when he sitteth upon the throne of his kingdom, that he shall write him a copy of this law in a book out of *that which is* before the priests the Levites: 17:19 And it shall be with him, and he shall read therein all the days of his life: that he may learn to fear the LORD his God, to keep all the words of this law and these statutes, to do them: 17:20 That his heart be not lifted up above his brethren, and that he turn not aside from the commandment, *to* the right hand, or *to* the left: to the end that he may prolong *his* days in his kingdom, he, and his children, in the midst of Israel.